నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
29 జనవరి 2025
పేజీలు 8

### నాగ్ మార్క్-2

ట్యాంక్ విధ్వంసక గైడెడ్ క్షిపణి నాగ్ మార్క్-2ను రాజస్థాన్‌లోని పోఖ్రాన్ వేదికగా విజయవంతంగా పరీక్షించారు. స్వదేశీ పరిజ్ఞానంతో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) రూపొందించింది. దీంతోపాటు నాగ్ క్షిపణికి సంబంధించిన క్యారియర్ వెర్షన్-2ని కూడా పరీక్షించారు. ఇది మూడోతరం 'ఫైర్ అండ్ ఫర్‌గెట్' క్షిపణి. మొత్తం మూడుసార్లు ఇది విజయవంతంగా లక్ష్యాన్ని తాకిందని, క్షిపణి కనిష్ఠ, గరిష్ఠ పరిధి నిర్ధారణ అయింది.

## చాయ్ వాలే బాబా c/o సివిల్స్

# మౌన మెంటార్



"సంకల్ప బలంతో మీరు ఎక్కడ ఉన్నా, ఎంత నిరుపేదైనా, మీ లక్ష్యంపై దృష్టి నిలిపితే విజయం తథ్యం"

**మహాకుంభమేళాతో పాటు ఈ మధ్య ఎక్కడ చూసినా వినిపించే పేరు.. 'చ్రాయ్ వాలే బాబా'. సివిల్స్‌కు సిద్ధమవ్వాలంటే పెద్ద పాఠశాలలు, ఖరీదైన కోచింగ్ సెంటర్లు, అనేక ఫెసిలిటీస్ అవసరం అనేది అందరి నమ్మకం. కానీ ఈ సంప్రదాయ ధోరణికి విరుద్ధంగా, నిశబ్దంలోనే విద్యకు కొత్త నిర్వచనాన్ని అందించిన వ్యక్తి చాయ్ వాలే బాబా.**

- ఆయన పేరు తెలియకపోయినా ఆయన సేవ ఎవరూ మర్చిపోలేరు. వేలాది సివిల్స్ అభ్యర్థులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు.
- అతని ప్రత్యేకత ఏమిటంటే మాటలతో చెప్పకపోయినా బోధన కళ్లకు కట్టినట్టు ఉంటుంది.
- చాయ్ అమ్మే వ్యక్తి నుంచి విద్యార్థులకు బోధకుడిగా మారిన ఈయన 'అందరికీ అందుబాటులో ఉండే విద్య' అనే లక్ష్యంతో ఉన్నారు. కోచింగ్ సెంటర్లకు దూరంగా ఉండే సివిల్స్ అభ్యర్థులు ఆయన నుంచి లభించే సహకారంతో స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ ఉంటే చాలు సివిల్స్ సాధన మొదలు పెట్టొచ్చు.
- చాయ్ వాలే బాబా జీవితం ఆదర్శం, మార్గదర్శకం. కఠినమైన సివిల్స్ ప్రయాణంలో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతారు.
- సాంకేతికతను సరళమైన సాధనంగా ఉపయోగిస్తూ ప్రతి అభ్యర్థి ఎదుగుదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.
- ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌ఘర్‌లో ఉండే సాధారణ వ్యక్తి. సివిల్స్ అభ్యర్థుల కోసం మాటలు లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా మాత్రమే బోధన అందిస్తూ, సామాన్య జీవనశైలిలో విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారు.

**సివిల్స్ అభ్యర్థులకు ముఖ్య సందేశం**

విద్యలో కేవలం చిత్తశుద్ధి, సరైన మార్గదర్శకతతో కూడా సివిల్స్ లక్ష్యాలను చేరుకోవచ్చని బాబా నిరూపించారు. ఆయన జీవితాన్ని విద్యకు, సమాజ సేవకు అంకితం చేశారు.

### జీవితం

- అయన పూర్తి పేరు దినేశ్ స్వరూప్ బ్రహ్మచారి. కానీ అందరూ ఆయన్ని 'చాయ్ వాలే బాబా' అని పిలుస్తారు.
- ఆయన జీవితంలో జరిగిన అనుభవాలు, పరిచయాలు విద్య గురించి ఆయనకు కొత్త దృక్కోణం చూపించాయి. 40 ఏళ్లుగా సివిల్స్ అభ్యర్థులకు మాటల ద్వారా కాకుండా కేవలం మౌనంగా విద్యనందించారు. రోజుకు 10 కప్పుల 'టీ' తో జీవనాన్ని సాగించి, మౌనాన్ని స్వీకరించి సంజ్ఞలతో, వాట్సాప్‌లో అతిక్లిష్టమైన సివిల్స్ పరీక్షకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నారు.
- ఎలాంటి కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించకుండా బోధన అందించడమే ఆయన ప్రత్యేకత.

### ఒక స్ఫూర్తి

- తన పరిజ్ఞానం, నిబద్ధతతో వేలాది మంది జీవితాలను మార్చగలిగాడు. అభ్యర్థుల విజయాల్లో ఆయన పాత్రను వారు ఎప్పటికీ మరచిపోలేరు.
- సూచనలతో ప్రేరణ పొందిన ఎందరో అభ్యర్థులు సివిల్స్‌లో ఉత్తీర్ణులయ్యారు. తమ విజయం కోసం ఆయన చేసే కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### బాబా నుంచి నేర్చుకోవాల్సినవి

- విద్యకు డబ్బు, ప్రత్యేక వనరులవసరం లేదు.
- ప్రతి నిమిషాన్ని ఉపయోగించుకోవడం.. సరైన లక్ష్యం ఉంటే అవరోధాలు అడ్డుకాదన్న ధైర్యం.
- రోజూ తన సూచనల ప్రకారం ప్రాక్టీస్ చేయడం.

### వాట్సాప్ బోధన

**వాట్సాప్ ప్రధాన సాధనం**

- బాబా పూర్తిగా వాట్సాప్‌ను ఉపాధ్యాయ సాధనంగా ఉపయోగిస్తాడు.
- వివిధ గ్రూపుల్లో అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపించడం, కరెంట్ అఫైర్స్ షేర్ చేయడం, అనేక సబ్జెక్టుల మీద టాపిక్ వైజ్ క్లారిటీ ఇవ్వడం చేస్తాడు.
- కోచింగ్ అంటే పెద్ద క్లాస్ రూమ్స్, రోజూ లెక్చర్స్. కానీ చాయ్ వాలే బాబా పాఠశాలలు, క్యాబిన్స్‌లో కాకుండా విద్యకు కొత్త నిర్వచనాన్ని అందించారు.

**నాన్ ఫార్మల్ టీచింగ్**

- మాట్లాడకుండా టెక్స్ట్ మెసేజ్‌లు, పీడీఎఫ్‌లు, నోట్స్, డయాగ్రామ్స్‌ను ఉపయోగించి బోధన అందిస్తారు.
- ఆయా టాపిక్స్‌కు సంబంధించి ముఖ్యమైన అంశాలను, మెమరీ ట్రిక్స్‌ను షేర్ చేస్తారు.

**దృష్టి సారించే సబ్జెక్ట్స్**

- ప్రతి సబ్జెక్టుకు సంబంధించి తక్కువలో ఎక్కువను నేర్పే చిన్న నోట్స్ పంపిస్తారు. క్లిష్టమైన సబ్జెక్టులపై సరళమైన స్పష్టత ఇస్తారు.

**పాలిటీ:** భారత రాజ్యాంగంలోని ముఖ్యమైన ఆర్టికల్స్, రాజ్యాంగ వ్యవస్థ, పాలనా వ్యవస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తారు.
**హిస్టరీ:** భారత స్వాతంత్ర్య పోరాటం, ప్రాచీన, మధ్యయుగాల చరిత్రపై మెరుగైన స్పష్టతతో నోట్స్ అందిస్తారు.
**జాగ్రఫీ:** భౌగోళిక లక్షణాలు, వాతావరణ పరిణామాలు, పర్యావరణ సబ్జెక్టులపై క్లారిటీ ఇస్తారు.
**కరెంట్ అఫైర్స్:** రోజూ జరిగే ముఖ్యమైన సంఘటనలను సమగ్రంగా వివరిస్తారు.

**టెస్ట్‌లు**

- ఆయా టాపిక్స్‌పై రోజూ చిన్న చిన్న టెస్ట్‌లు నిర్వహించి, వారి స్థాయి చెక్ చేసి సవరణలు, సూచనలు ఇస్తారు.

**సరళమైన శైలి**

- క్లిష్టమైన అంశాలను సులభమైన భాషలో వివరించి, సాధారణమైన ఉదాహరణలతో అభ్యర్థులకు అనువుగా ఉండేలా మారుస్తారు.

అవసరాల వేంకట సాయి ఈశ్వర్

---

**ఎస్‌బీఐ పీవో ప్రిపరేషన్ ప్లాన్**

# ఇలా ప్రిపేరవుదాం.. పీవో ఉద్యోగం సాధిద్దాం!

**ఎస్‌బీఐ 600 పీవో పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి సంబంధించి సబ్జెక్టు వారీగా సిలబస్, ప్రిపేర్ కావాల్సిన అంశాలను నిపుణ పాఠకుల కోసం అందిస్తున్నాం.**

**క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, డేటా అనాలసిస్/ ఇంటర్‌ప్రిటేషన్**

- ఈ విభాగం నుంచి ప్రిలిమినరీలో గరిష్ఠంగా 30 మార్కులు, మెయిన్స్‌లో 60 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. ప్రిలిమినరీలో సాధించిన మార్కులను బట్టి మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు. ప్రథమ పరీక్షలో బేసిక్ అంశాలతో పాటు హెచ్చుస్థాయి అంశాలను కూడా జోడించే ప్రశ్నలు అడుగుతారు. అభ్యర్థులు ప్రిలిమ్స్, మెయిన్స్‌కు విడిగా కాకుండా ఉమ్మడిగా ప్రిపేర్ కావాలి.
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి సంఖ్యాగణితంపై ఎక్కువ ప్రశ్నలు ఉంటాయి. దీనిలో నంబర్ సిరీస్, సింప్లిఫికేషన్స్, క్వాడ్రాటిక్-ఈక్వేషన్స్‌తో పాటు డేటా ఇంటర్‌ప్రిటేషన్స్‌పై బాగా ఫోకస్ పెట్టి చదవాలి. 1-2 ప్రశ్నలు వచ్చే శాతాలు, లాభ-నష్టాలు, యావరేజెస్, ఏజెస్, కాలం-వేగం, దూరం, కాలం-పని, సాధారణ-చక్రవడ్డీ, ప్రాబబిలిటీ వంటి చాప్టర్లను కూడా కవర్ చేస్తే క్వాంట్స్ సబ్జెక్ట్‌పై పట్టు సాధించవచ్చు.
- మెయిన్స్ పై అంశాలతో పాటు హెచ్చుస్థాయిలో డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్స్, ప్రాబబిలిటీ, అలిగేషన్-మిక్చర్స్, పర్ముటేషన్ అండ్ కాంబినేషన్స్ వంటి చాప్టర్లను ప్రిపేర్ కావాలి.
- ఈ విభాగంలో మంచి స్కోరు సాధించడానికి 1) సిలబస్, పరీక్ష సరళిని అర్థం చేసుకోవాలి.

2) ప్రిలిమ్స్‌లో క్యాలిక్యులేషన్ పార్ట్, న్యూమరికల్ ఎబిలిటీస్‌పై ఎక్కువ ఫోకస్ చేయాలి.
3) మెయిన్స్‌లో క్లిష్టంగా ఉండే ప్రశ్నలను ఎంచుకొని ప్రిపేర్ కావాలి.
4) రోజూ 3-4 గంటల సమయాన్ని క్వాంట్స్, డేటా ఇంటర్‌ప్రిటేషన్స్ కోసం కేటాయించాలి.
5) టెస్ట్ సిరీస్‌లను బాగా ప్రాక్టీస్ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

**రీజనింగ్ ఎబిలిటీస్**

- ఈ విభాగం కూడా ప్రిలిమ్స్‌లో 30, మెయిన్స్‌లో 60 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. మెయిన్స్‌లో కంప్యూటర్‌తో కలిపి మార్కులను జోడించారు.
- బ్యాంక్ రీజనింగ్ ఇతర పోటీ పరీక్షల కంటే భిన్నంగా ఉంటుంది. ముఖ్యంగా స్టేట్‌మెంట్ ఆధారిత ప్రశ్నలు సీక్వెన్సింగ్ వంటి అనలిటికల్, క్రిటికల్ రీజనింగ్ అంశాలు ఎక్కువగా వస్తాయి. దీనిలో ఆల్ఫాబెట్-వర్డ్ సిరీస్, నంబర్ టెస్ట్, ర్యాంకింగ్, డైరెక్షన్స్, అనాలజీ, కోడింగ్-డికోడింగ్, బ్లడ్ రిలేషన్స్, సిలాజిసమ్స్, స్టేట్‌మెంట్ అండ్ ఆర్గ్యుమెంట్, కంక్లూజన్స్, ఇన్‌పుట్-అవుట్‌పుట్ వంటి అంశాల్లో హెచ్చుస్థాయి ప్రశ్నలు వస్తాయి.
- రీజనింగ్‌లో మంచి మార్కులు సాధించాలంటే 1) బేసిక్స్ నుంచి స్టాండర్డ్ స్థాయి ప్రశ్నలు బాగా ప్రాక్టీస్ చేయాలి.

2) స్టేట్‌మెంట్ ఆధారిత ప్రశ్నలు క్రమం తప్పకుండా సాధన చేయాలి.
3) రోజూ మోడల్ పేపర్లను సాల్వ్ చేయాలి.

**ఇంగ్లిష్ లాంగ్వేజ్**

- ప్రిలిమ్స్‌లో 40, మెయిన్స్‌లో 20 మార్కులు, వ్యాసరచన, రిపోర్ట్ రైటింగ్‌కు 50 మార్కులు కేటాయించారు. అభ్యర్థులు వివిధ విభాగాల సిలబస్‌కు అనుగుణంగా ప్రిపేర్ కావాలి. ఇంగ్లిష్ సెక్షన్‌లో గ్రామర్/ నాన్ గ్రామర్ పార్టును క్షుణ్ణంగా పరిశీలించి ప్రిపేర్ కావాలి.
- దీనిలో రీడింగ్ కాంప్రహెన్షన్, ఎర్రర్ డిటెక్షన్, పేరా జంబుల్డ్, రీ అరెంజ్‌మెంట్ ఆఫ్ వర్డ్-సెంటెన్స్ ఫ్రేజెస్, క్లోజ్ టెస్ట్, వర్డ్ యూజెస్, ప్రిపోజిషన్స్, ఖాళీలను పూరించడం ఉంటాయి.
- వ్యాసరచన కోసం సొంత నోట్స్ రాయాలి. ఆర్థిక, అంతర్జాతీయ అంశాలపై విశ్లేషణా వ్యాసాలు ప్రిపేర్ చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.
- బ్యాంక్ పరీక్షల్లో ఇంగ్లిష్ సెక్షన్‌లో ఉత్తీర్ణత సాధించాలంటే 1) మోడల్ పేపర్లు బాగా ప్రాక్టీస్ చేయాలి.

2) ఇంగ్లిష్ దినపత్రికల్లో వచ్చే ఎడిటోరియల్స్, కరెంట్ అఫైర్స్, నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.
3) వొకాబులరీకి సంబంధించి రోజూ 'డిక్షనరీ' చదవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

**కంప్యూటర్ నాలెడ్జ్**

- ఈ విభాగం కేవలం మెయిన్స్‌లో మాత్రమే ఉంటుంది. 20 మార్కుల వరకు కంప్యూటర్స్ సబ్జెక్టుకు సంబంధించి ప్రశ్నలు ఉంటాయి.
- దీనిలో బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, హిస్టరీ అండ్ జనరేషన్స్, ఇన్‌పుట్-అవుట్‌పుట్, కంపోనెంట్స్ ఆన్ కంప్యూటర్స్, స్టోరేజ్ డివైజెస్, ఎంఎస్ ఆఫీస్, కీ బోర్డ్ షార్ట్ కీ లు, కంప్యూటర్స్ లాంగ్వేజెస్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, వైరస్, సైబర్ సెక్యూరిటీలు, డేటాబేస్ మేనేజ్‌మెంట్, ఏఐ, చాట్‌జీపీటీ వంటి లేటెస్ట్ అంశాలు ప్రిపేర్ కావాలి.
- దీనికోసం మార్కెట్‌లో ఏదో ఒక కంప్యూటర్స్ పుస్తకంతో పాటు మోడల్ పేపర్ల ప్రిపేరైతే మంచిది.

**జనరల్ అవేర్‌నెస్, ఎకానమీ, బ్యాంకింగ్**

- 60 మార్కుల విభాగం అయిన ఇది ఉత్తీర్ణత సాధించడానికి దోహదపడే సబ్జెక్ట్. కాబట్టి ఈ సెక్షన్‌ను కూడా మిగతా సెక్షన్స్ వలే ప్రిపరేషన్‌లో వెయిటేజీ ఇవ్వాలి.
- బ్యాంకింగ్ అవేర్‌నెస్‌లో బ్యాంకులకు సంబంధించిన అంశాలు అంటే బ్యాంకుల నిర్వహణ, వివిధ రకాల బ్యాంకులు-కార్యకలాపాలు, ఖాతాలు, డెబిట్-క్రెడిట్ కార్డులు, మొబైల్-ఆన్‌లైన్ బ్యాంకింగ్, కీ పాలసీ రివ్యూలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలు, వార్షిక ఫలితాలు.
- జనరల్/ ఫైనాన్షియల్ అవేర్‌నెస్‌లో భారత ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక మంత్రిత్వ శాఖ-కేంద్ర బడ్జెట్- 2025, ఆర్థిక సర్వే 2024-25, 15వ ఆర్థిక సంఘం సిఫారసులు, 16వ ఆర్థిక సంఘం ఏర్పాటు, 8వ వేతన సంఘం, జీఎస్‌టీ అంశాలు, వ్యవసాయం, పరిశ్రమలు, సేవ రంగాల పనితీరు వంటివి చదవాలి.
- కరెంట్ అఫైర్స్‌లో జాతీయ, అంతర్జాతీయ అంశాలు, కేంద్ర క్యాబినెట్-నిర్ణయాలు, అవార్డులు, పుస్తకాలు-రచయితలు, ముఖ్యమైన తేదీలు, ఉమ్మడి యుద్ధ విన్యాసాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధాని విదేశీ పర్యటనలు, గణతంత్ర దినోత్సవం-ముఖ్య అతిథులు, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నిక, అంతర్జాతీయ సదస్సులు వంటి నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.

**మధుకిరణ్**
డైరెక్టర్, ఫోకస్ అకాడమీ
హైదరాబాద్
9030496929

